RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి100 పేజీలు 04 బుధవారం24సెప్టెంబర్2025



## జీఎస్టీతో పేదల రక్తం తాగినా కేంద్రం



మన సాక్షి గొంతుక డెస్క్ జీఎస్టీ పేరుతో కేంద్ర ప్రభుత్వం ఇన్ని రోజులు పేద ప్రజల రక్తం తాగిందని, శవ పేటికలపై, పసి పిల్లల తినుబండారాలపై కూడా జీఎస్టీ వేశారని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మండి పడ్డారు.జీఎస్టీ తగ్గించిన కేంద్రం మీ చావు మీరు చావండి అన్న విధంగా వ్యవహరిస్తోందని, సంక్షేమం మొత్తం రాష్ట్రాల మీద రుద్దుతున్నారని ఆయన విమర్శించారు

# మేడారం జాతరకు


## జాతీయ హోదా ఇవ్వాలి

మన సాక్షి గొంతుక డెస్క్ మేడారం మహాజాతరను కేంద్ర ప్రభుత్వం జాతీయ పండుగగా గుర్తించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. కుంభమేళాకు వేల వేల కోట్లు ఇస్తున్నారు. కానీ, మా ఆదివాసీ కుంభమేళాకు ఒక్క రూపాయి ఇవ్వడానికిగానీ, జాతీయ పండుగగా గుర్తించడానికిగానీ కేంద్రానికి ఎందుకో మనుసు రావడం లేదు. కుంభమేళా, ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య మాత్రమే కాదు.. తెలంగాణ ప్రాంతంలో ములుగు అడవుల్లో ఉన్న సమ్మక్క, సారలమ్మ కూడా ఓ గొప్ప దేవాలయం. పోరాట పటిమకు, పౌరుషానికి మారుపేరు. రాచరికంపై తిరుగుబాటు చేసి.. జెండా ఎగురవేసిన సమ్మక్క, సారలమ్మ జాతరకు జాతీయ పండుగ గుర్తింపు రావాలి. వేల కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వం కేటాయించాలి" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ నుంచి గెలిచిన కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్.. ఈ విషయంపై దృష్టి పెట్టాలన్నారు. పోరాటానికి, పౌరుషానికి సమ్మక్క, సారలమ్మలు స్ఫూర్తిగా నిలుస్తారని, తాను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి తల్లులను దర్శించుకుంటున్నానని తెలిపారు. 2023 ఫిబ్రవరి 6న మేడారం సమ్మక్క, సారలమ్మ ఆశీర్వాదం తీసుకుని ఇక్కడి నుంచే పాదయాత్రకు పూనుకున్నానని, దొరల పాలన నుంచి ప్రజాపాలన తీసుకవస్తామని ప్రకటించానని తెలిపారు

## హైకోర్టును ఆశ్రయించిన స్మితా సబర్వాల్

మన సాక్షి గొంతుక డెస్క్ ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ హైకోర్టును ఆశ్రయించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలపై పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదికలో తన పేరును చేర్చడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు.





## రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి

మన సాక్షి గొంతుక డెస్క్ మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. నెలల తరబడి రేషన్ కమీషన్ చెల్లించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్ల జీవితాలతో చెలగాటం ఆడటం దుర్మార్గమన్నారు. పేదలకు రేషన్ బియ్యం పంపిణీ చేస్తూ, వారి ఆకలి తీర్చుతున్న రేషన్‌డీలర్లకు.. కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాల తీరుతో పస్తులుండే పరిస్థితి రావడం శోచనీయమని ఆరోపించారు. రేషన్ బియ్యం పంపిణీకి సంబంధించిన కమీషన్ అందక వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంటే ఈ ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తుండటం దారుణం అని ఆరోపించారు.రేషన్ డీలర్లకు బతుకమ్మ, దసరా, దీపావళి పండుగల సంబురాన్ని లేకుండా చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దుర్మార్గ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న కేంద్ర ప్రభుత్వ కమీషన్, రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన సెప్టెంబర్ కమీషన్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు



# 71వ జాతీయ చలనచిత్ర పురస్కారాలు..

మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్రపతి చేతుల మీదుగా ఈ అవార్డులను ప్రదానం చేశారు. నటుడు మోహన్‌లాల్ దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు అందుకున్నారు. అలాగే, షారూఖ్ ఖాన్ ఉత్తమ నటుడి అవార్డు అందుకున్నారు. ఉత్తమ నటి అవార్డు అందుకున్నారు రాణి ముఖర్జీ.కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ చలన చిత్ర అవార్డుల్లో జాతీయ ఉత్తమ తెలుగు చిత్రంగా నందమూరి బాలకృష్ణ నటించిన భగవంత్ కేసరి నిలిచింది. బెస్ట్ యాక్షన్ డైరెక్షన్, స్టంట్ కొరియోగ్రఫీ - హనుమాన్, బెస్ట్ యానిమేషన్ విజువల్స్, గేమింగ్ అండ్ కామిక్ - హనుమాన్, బెస్ట్ లిరిక్స్ - బలగం (ఊరు పల్లెటూరు పాట), బెస్ట్ స్క్రీన్ ప్లే - సాయి రాజేష్ నీలం(బేబీ), బెస్ట్ ప్లే బ్యాక్ సింగర్ - రోహిత్, బెస్ట్ చైల్డ్ ఆర్టిస్ట్ - డైరెక్టర్ సుకుమార్ కుమార్తె సుకృతి వేణి(గాంధీ తాత చెట్టు), ఉత్తమ నటులుగా షారుఖ్‌ఖాన్(జవాన్), విక్రాంత్(12వ ఫెయిల్), జాతీయ ఉత్తమ నటిగా రాణి ముఖర్జీ, జాతీయ ఉత్తమ చిత్రం- 12వ ఫెయిల్ నిలిచాయి. వీరందరికీ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులు మీదుగా అవార్డులను ప్రదానం చేయనున్నారు.

# ఆసుపత్రి పేషెంట్ చనిపోయిన ఘటనలో ఎంక్వైరీ కమిటీ ఎక్స్పర్ట్ ఒపీనియన్



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 23 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి(గంగాధర మధుసూదన్)జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన బైరి లక్ష్మణ్ అనే వ్యక్తి ఆగస్టు 23న జగిత్యాల పట్టణం గొల్లపెల్లి రోడ్ లో గల హాస్పిటల్లో మృతి చెందాడన్న విషయం పాఠకులకు తెలిసిందే. నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్ జి ఓ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా వైద్యాధికారి క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ కన్వీనర్ డా ప్రమోద్ ఆదేశాల మేరకు జిల్లా ఉప వైద్యాధికారి డా. ఎన్ శ్రీనివాస్, మృతుడు బైరి లక్ష్మణ్ కుటుంబ సభ్యులతో విచారణ జరిపారని తెలిపారు. బైరి లక్ష్మణ్ ఆపరేషన్ కోసం ఆసుపత్రిలో చేరగా వైద్యులు శస్త్ర చికిత్స చేస్తుండగా అతను ఆపరేషన్ థియేటర్ లో మృతి చెందాడని తెలిపారు.అయితే ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం వల్లే పేషెంట్ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగిన విషయం పాఠకులకు తెలిసిందే.సిగ్మా హాస్పిటల్ లో చనిపోయిన కుటుంబాన్ని 2025 ఆగస్టు 24 న ఎన్ హెచ్ ఆర్ సి బృందం పరామర్శించారు. హాస్పిటల్లో పేషెంట్ చనిపోయిన ఘటన పై దర్యాప్తు జరపాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్జీవో, చనిపోయిన బైరి లక్ష్మణ్ కుటుంబానికి న్యాయం జరగాలని, అసలుహాస్పిటల్లో ఏం మాయ మాఫియా జరుగుతుంది అని ట్రీట్మెంట్ చేసిన డాక్టర్ ఎవరు? పేషంటు ఎందుకు చనిపోయారు? ఈ సంఘటనపై అన్ని విధాలుగా దర్యాప్తు చేసి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్జీవో జిల్లా వైద్యాధికారి క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ కన్వీనర్ డా ప్రమోద్ కు పిర్యాదు చేశారని తెలిపారు.హాస్పిటల్లో మృతి చెందిన ఘటనపై ఎంక్వైరీలో బైరి లక్ష్మణ్ కుటుంబ సభ్యులు హాజరయ్యారని తెలిపారు.అయితే ఈ విషయంలో ఎంక్వైరీ స్టేటస్ గురించి నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్జీవో, జిల్లా వైద్యాధికారి క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ కన్వీనర్ డా ప్రమోద్ కార్యాలయంకు వెళ్ళి పూర్వ పరాలు తెలుసుకున్నారని తెలిపారు. సిగ్మా ఆసుపత్రి పేషెంట్ చనిపోయిన ఘటనలో ఎంక్వైరీ కమిటీ ఎక్స్పర్ట్ ఒపీనియన్ తీసుకుంటున్నామని జిల్లా వైద్యాధికారి డా ప్రమోద్ తెలిపారు.

## డిజిటల్ అరెస్ట్ అనేది సైబర్ మోసం

### : జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 23 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)డిజిటల్ అరెస్ట్ అనేది పూర్తిగా ఒక సైబర్ మోసం. దీనిని ఎవరూ నమ్మవద్దు అని డిజిటల్ అరెస్ట్ పేరిట జరుగుతున్న మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ అన్నారు. డిజిటల్ అరెస్ట్ మోసం అంటే సైబర్ నేరగాళ్లు తాము పోలీస్ అధికారులు, సీబీఐ, ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ లేదా ఇతర ప్రభుత్వ విభాగాల సిబ్బంది అన్నట్లుగా నటిస్తూ, మీపై కేసు ఉందని భయపెట్టడం, వీడియో కాల్ లో అరెస్ట్ చేస్తున్నాం అని చూపించడం, డబ్బులు బదిలీ చేస్తే తప్పించుకుంటారని మోసం చేయడం వంటి నేరాలు పెరుగుతున్న నేపద్యంలో ఇలాంటి నేరాలను నివారించడానికి ప్రజలు కు అవగాహన తప్పనిసరి అన్నారు. డిజిటల్ అరెస్ట్ మోసానికి గురైన వెంటనే 1930 నంబర్ కి కాల్ చేస్తే డబ్బు తిరిగి రికవరీ అయ్యే అవకాశం ఉంటుంది. ఆలస్యం చేస్తే నష్టపోవాల్సిందే అని తెలిపారు.

## విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో గొప్ప నేర్పరి

### జిహెచ్ఎం రిటైర్డ్ ఎంఈఓ పోచం భావి మహేందర్



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఒక సామాన్య కుటుంబంలో పుట్టి పెరిగి మంచి విద్యాభ్యాసాన్ని చేసి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో 1989 సంవత్సరంలో ఎమ్మెస్సీ జీవ రసాయన శాస్త్రం, ఎమ్మెస్సీ ఎం ఈ డి, నాలుగు సంవత్సరాల విద్యా అనంతరం 1985-89 సంవత్సరంలో మొదటగా ప్రాథమిక పాఠశాల నంది వనపర్తి యాచారం మండలం రంగారెడ్డి జిల్లా. 1989 జూన్ 26న నియామకమై 6 సంవత్సరాలు ఉద్యోగరీత్యా తన సేవలను అందించి ఎందరో విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దిన పోచం బావిమహేందర్. సమాజం తల్లిదండ్రులు ఎన్నటికీ మర్చిపోలేనని, గుర్తింపు రాకుండా నిరుత్సాహపరిచిన, మేఘాలను తొలగించుకొని వచ్చిన సూర్యుడే మహేందర్. తన పదవి విరమణ అనంతరం చాలామంది తాను సమాజానికి చేసిన సేవలు మర్చిపోలేదని, తల్లిదండ్రులు, విద్యార్థులు అన్నారు. యాచారం, మంచాల, మహేశ్వరం, సరూర్ నగర్, హయత్ నగర్, మొయినాబాద్, కుత్బుల్లాపూర్, దుండిగల్ మండలాలలో అంచలంచలుగా, ఉపాధ్యాయ వృత్తిలో పదోన్నతలు పొంది జిహెచ్ఎం గా, ఎంఈఓ గా విధులు నిర్వహించానని అన్నారు. స్పెషల్ ఆఫీసర్ గా ఆరుట్ల, బండలేముర్, చెన్నారెడ్డి గూడలో తాను చేసిన సేవలను గ్రామస్తులు మరువలేదని అన్నారు. ఉపాధ్యాయులు రాజకీయాలకు అతీతంగా చేయడం వలనే ప్రజల్లో గుర్తింపు ఉంటుందని, అనడానికి పోచం బావి మహేందర్ ఒక నిదర్శనం.

## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు..




మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్మధిర నియోజకవర్గ పరిధిలోని ఎర్రుపాలెం, మధిర రూరల్, బోనకల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆంధ్ర తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో వైరా నది నుండి కట్టలేరు నుండి ఇతర నదుల నుండి ఇసుకను అక్రమ రవాణా చేపడితే అట్టివారిపై కఠిన చర్యలు తీసుకోవడం తోపాటు సంబంధిత ట్రాక్టర్లను సీజ్ చేయటం జరుగుతుందని మధిర రూరల్ సీఐ డి మధు పేర్కొన్నారు.స్థానిక రూరల్ సిఐ కార్యాలయంలో విలేకర్ల చిట్ చాట్ లో వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు మధిర రూరల్ సర్కిల్ పరిధిలోని అక్రమ ఇసుక రవాణా నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని వారు పేర్కొన్నారు.ఆ రూరల్ పరిధిలోని చిలుకూరు సాయి పురం మాటూరు రామన్నపాలెం ప్రాంతాలలో ప్రత్యేక చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయటం జరిగిందని సిఐ మధు తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు యధాతధంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుక వారి వారి ప్రాంతాల్లోని వారికి అందుబాటులో ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు.అక్రమ ఇసుక రవాణా నియంత్రణలో ప్రజలు కూడా సహకరించాలని సూచించారు.

## గంగ వాగు నీటిని వృధా కాకుండా ఇరిగేషన్ అధికారులు స్పందించాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:రంగారెడ్డి జిల్లా మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో గంగ వాగు వృధాగా పోతున్న నీటిని ప్రభుత్వం, ఇరిగేషన్ అధికారులు స్పందించి గంగ వాగు నీరును వృధా పోకుండా చూడాలని, ప్రజా సంఘాల అధ్యక్షులు కంబాలపల్లి భాస్కర్ కోరారు. గంగ వాగులోస్తే పెద్ద బంధంలోకి వాటర్ వస్తే పెద్ద బంధం, చిన్న బంధం, నాటకం చెరువు ,ముద్దరెడి చెరువు, ధర్మా చెరువు, చిత్తపురం చెరువు దానికి అదే దారి నీరు వృధా పోగా పెద్ద బంధం చిన్న బంధం అలుగు వెళ్లడం లేదు. గంగ వాగు పైన చెక్ డాం లీక్ అవుతుండడం మూలంగా నీళ్లన్నీ వృధాగా పోతున్నాయి. గంగ వాగు మీద ఉన్న చెక్ డ్యామ్ ను రిపేర్ చేస్తే రైతుల కళ్ళల్లో ఆనందం విరిసిలుతుంది. భారీ వర్షాలు వస్తున్న చెరువులు నిండకపోవడం వృధా పోతున్న నీరే కారణం.ప్రభుత్వం ఇరిగేషన్ అధికారులు తక్షణమే విజిట్ చేయాలని ప్రభుత్వం ఇరిగేషన్ అధికారులు స్పందించాలని ప్రజా సంఘాల అధ్యక్షులు కంబాలపల్లి భాస్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాధగోని అనిల్ గౌడ్, పాడుపాకుల శేఖర్ పాల్గొన్నారు.



## మాజీ మేయర్ తో కలిసి బతుకమ్మ ఆడిన సినీనటి కుష్బూ...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 23 హైదరాబాద్ చార్మినార్ లో గల చారిత్రాత్మక దేవాలయం భాగ్యలక్ష్మి ఆలయం వద్ద భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు జరిగాయి ఈ వేడుకలకు సినీనటి కుష్బూ హాజరయ్యారు.ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మాజీ మేయర్ బండ కార్తీక రెడ్డి శిల్పారెడ్డితో కలిసి సినీనటి కుష్బూ బతుకమ్మ ఆడారు. హైకోర్టు ఆంక్షలుతో కూడిన అనుమతితో బతుకమ్మ వేడుకలు జరగగా పెద్ద సంఖ్యలో మహిళలు హాజరయ్యారు సినీనటి కుష్బూ తో సెల్ఫీలు దిగేందుకు మహిళలు పెద్ద ఎత్తున పోటీపడ్డారు బతుకమ్మ ఆటపాటలతో మహిళలు అక్కడ పెద్ద ఎత్తున సందడి చేశారు ఈ సందర్భంగా సినీనటి కుష్బూ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువుటద్దం బతుకమ్మ పండుగ అని ప్రత్యేకంగా దానికోసమే వచ్చి బతుకమ్మ ఆడినట్లు ఆమె తెలిపారు.




## విద్యార్థులు యువత సామాజిక మాధ్యమాలను సద్వినియోగం చేసుకోవాలి

తిరుమలాయపాలెం సెప్టెంబర్ 23 //మన సాక్షి గొంతుక// విద్యార్థులు యువత సామాజిక మాధ్యమాలను సద్వినియోగం చేసుకోవాలని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ శ్రీనివాసరావు పేర్కొన్నారు ప్రభుత్వ జూనియర్ కళాశాల పిండిప్రోలు ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు, 4వ రోజు వెదుళ్ళచెరువు గ్రామంలో కొనసాగుతున్నది. క్యాంపులో భాగంగా గ్రామంలో నిరక్షరాశ్యులు, నిరుద్యోగిత కారణాలపై సర్వే నిర్వహించబడినది యువతకు గల అవకాశాలను తెలుపబడినవి. మధ్యాహ్నం నిర్వహించిన సమీక్ష అనంతరం జరిగిన సమావేశంలో, విద్యార్థులకు గల అవకాశాలు మనల్ని తెలుసుకోగల విషయాలను విద్యార్థి వికాసం విలువను శ్రీమతి రూపాదేవి వివరించారు. ఈ సమావేశంలో విద్యార్థులు యువత సామాజిక మాధ్యమాల ను సద్వినియోగం చేయక దుర్వినియోగం వల్ల వచ్చే విభిన్న సమస్యలు అనగా మానసిక, సామాజిక దుష్పరిణామాలను వ్యక్తిత్వ వికాసకులు కళాశాల ప్రిన్సిపల్ ఎస్ శ్రీనివాసరావు , కార్తికేయ వివరించారు. ఎన్ ఎస్ ఎస్ పి ఓ నారాయణరావు అధ్యక్షతన నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు గ్రామ పెద్దలు కాంపాటి బాబు, కళాశాల సిబ్బంది, అధిక సంఖ్యలో వాలంటీర్లు, యువత పాల్గొన్నారు.



## రేడియం లైట్ జాకెట్లు,గ్రీన్ అండ్ రెడ్ లైట్ స్టిక్స్ ఎస్సై కి అందజేసినపరంజ్యోతి

చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు సెప్టెంబర్ 23 మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో ఊర చెరువు జాతీయ రహదారి వద్ద రేడియం లైట్ జాకెట్లు మరియు గ్రీన్ అండ్ రెడ్ లైట్ స్టిక్స్ ను ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డికి గ్రామ ప్రముఖ సంఘ సేవకులు అయితా పరంజ్యోతి అందజేశారు. చేగుంట మండల కేంద్రంలో బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు సాయంత్రం వేళ జాతీయ రహదారి 44 పై నుండి దాటుకుంటూ ఉర చెరువులోకి వెళ్లి బతకమ్మలను చెరువులో నిమజ్జనం చేయాల్సి ఉంటుంది. బతుకమ్మలతోవారు సాక్షితంగా రోడ్డు దాటేందుకు రోడ్డుపై వాహనాలు నిలుపుదల కోసం ప్రముఖ సంఘ సేవకులు అయిత పరంజ్యోతి పోలీస్ సిబ్బందికి మరియు గ్రామ పంచాయతీ సిబ్బందికి,మస్కూరి వారికి లైట్ రేడియం జాకెట్లు,గ్రీన్ లైట్ రెడ్ లైట్ స్టిక్స్ అందజేశారు.



మన// సాక్షి// గొంతుక//గోదావరిఖని//గోదావరిఖని కార్పొరేషన్ ఏరియా పరుశురాం నగర్ మరియు కృష్ణానగర్ లో ఇంటింటికి చెత్త సేకరణ మరియు తడి పొడి చెత్త వినియోగంపై బహిరంగ ప్రదేశాలలో మరియు ప్రధాన కాలువలలో రోడ్లపై చెత్తను వేస్తే భారీ జరిమానా విధించడం జరుగుతుందని చెత్తను తడి పొడి చెత్తగా వేరు చేసి రామగుండం నగరపాలక సంస్థ చెత్తను సేకరించే వాహనాలకు ఇచ్చేయ్ నగర పరిశుభ్రతకు సహకరించాలని స్వచ్ఛ సర్వేక్షన్ 2025 సభ్యులు కరుణాకర్ మహేందర్ మరియు ఏరియా పారిశుద్ధ్య పర్యవేక్షకులు ఆడెపు శ్రీనివాస్ ఆర్పీలు సరోజ సునీత పాల్గొని అవగాహన కల్పించారు

# ఎస్.ఎం. సేగల్ ఫౌండేషన్ మరియు హెచ్డిఎఫ్సి బ్యాంక్ పరివర్తన్ ఆధ్వర్యంలో జైత్రం తండాలో జి .ఏ. పి సమావేశం



చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు సెప్టెంబర్మెదక్ జిల్లా చెగుంట మండలంలోని జైత్రం తండా గ్రామంలో ఈరోజు ఎస్.ఎం. సేగల్ ఫౌండేషన్ మరియు హెచ్డిఎఫ్సి బ్యాంక్ పరివర్తన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో %+ూా% (గుడ్ అగ్రికల్చరల్ ప్రాక్టీసెస్) సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో టెక్నికల్ నిపుణులు నాగేశ్,మరియు రమేష్, రైతులకు వరి పంటలో ప్రతి దశలో తీసుకోవలసిన జాగ్రత్తలు, మట్టిపరీక్ష ప్రాముఖ్యత, మట్టిలో సూక్ష్మజీవులు, ఎన్పీకే మోతాదు వంటి అంశాలను వివరించారు. రైతులు తమ అనుభవాలను పంచుకుంటూ ప్రశ్నలు అడిగి చురుకైన చర్చలో పాల్గొన్నారు.ప్రాజెక్ట్ మేనేజర్ గౌతమ్, రైతులను ఉత్సాహపరుస్తూ మాట్లాడుతూ %–% "రైతులు ఆధునిక పద్ధతులను స్వీకరించి, శాస్త్రీయ పద్ధతులను పాటిస్తే పంట దిగుబడులు గణనీయంగా పెరుగుతాయి. ప్రతి రైతు మట్టిపరీక్షలు చేసి, సిఫారసు చేసిన విధంగా ఎరువులు మరియు సూక్ష్మ పోషకాలు వాడితే దీర్ఘకాలిక లాభాలు పొందవచ్చు" అని సూచించారు. ఇందులో రైతులు ఈ రోజు సమావేశంలో చర్చించిన అంశాలు, అలాగే పాడి పాప్ కిట్లు, పంట విభిన్నీకరణ కిట్లు మరియు ప్రాజెక్ట్ సంబంధిత అవగాహన అంశాలపై ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. విజేతలకు పాప్ కిట్లు బహుమతులుగా అందజేయబడ్డాయి. ఈ బహుమతులను గ్రామ కార్యదర్శి, నాగేశ్ , రమేష్, పంపిణీ చేశారు.రైతులు ఈ సమావేశాన్ని ఆనందంగా ఆస్వాదించి, వ్యవసాయంలో కొత్త పద్ధతులను తెలుసుకునే మంచి అవకాశంగా భావించారు.

# పెన్షన్ దారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని పద్మశ్రీ మందకృష్ణ డిమాండ్



మన సాక్షి ప్రతినిధి మామిడి ఏడుకొండలునల్లగొండ జిల్లా అనుమల మండలం హాలియా మున్సిపాలిటీ పరిధిలో జరిగినటువంటి చేయూత పెన్షన్ దారుల సన్నహాక సభ హాలియాలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి గార్డెన్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎం ఆర్ పి యస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేయుత పెన్షన్లు పెంచకుండా రేవంత్ రెడ్డి మోసం చేశాడు. 2023 ఎన్నికల సమయంలో నవంబర్ లో నాకు ఓటు వేయండి డిసెంబర్ లో పెరిగే పెన్షన్లు తీసుకోమని మాట్లాడిన రేవంత్ రెడ్డి ఓట్లు దండుకున్నాక దారుణంగా మోసం చేశాడని అన్నారు. చేతగాని స్థితిలో ఉన్న పెన్షన్ దారులకు న్యాయం చేయాలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థుడుగా మిగిలిపోతున్నాడని అన్నారు. పెన్షన్లు పెంచడమే లేదా రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పీఠం మీద నుండి దిగిపోవడమో తేల్చుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే పెన్షన్ల గురించి మాట్లాడకుండా కేసీఆర్ మౌనం వహించడం దుర్మార్గం అని అన్నారు. ప్రతిపక్ష పార్టీగా బి ఆర్ఎస్ పెన్షన్ దారుల పక్షాన నిలవడంలో విఫలమైందని అన్నారు. రేవంత్ ,కేసీఆర్ పేద వర్గాలకు చెందిన వాళ్లు కాదు కనుక పేద వర్గాలకు చెందిన పెన్షన్ దారుల గోడు పట్టడం లేదని అన్నారు. అందువల్ల పేద వర్గాలకు చెందిన బిడ్డగా పెన్షన్ దారులకు న్యాయం జరగాలనే ఉద్దేశంతో ఈ పోరాటాన్ని ముందుకు నడిపిస్తున్నామని అన్నారు. వికలాంగులకు 6000, వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలతో పాటు మిగతా పెన్షన్ దారులకు 4000 ఇవ్వాలని అలాగే ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారికి నూతన పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను సాధించేంతవరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. అక్టోబర్ 6 నుండి నవంబర్ 6 వరకు నెల రోజుల పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లో దీక్షలు చేపడుతామని అన్నారు. ఈ సమావేశానికి వి హెచ్ పి ఎస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు చైతన్య రెడ్డి అధ్యక్షత వహించారు.г వి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షుడు బాలకృష్ణ స్వాగత ఉపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల నుండి అన్ని మండలాల నుండి పెన్షన్ దారులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోవింద్ మాదిగ రాష్ట్ర సమన్వయకర్త జానకి రామయ్య చౌదరి ఎం ఆర్ పి ఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ ఎం ఆర్ పి ఎస్ మండల ఇంచార్జి పోలేని యాదయ్య మాదిగ ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు గార్లపాటి ప్రసాద్ , గడుసు సైదిష్ మాదిగ , తరి ఏడుకొండలు మాదిగ, ఏర్పుల వెంకటయ్య మాదిగ, మడుపు శ్రీనివాస్ మాదిగ, కళ్యాణ్ మాదిగ, వి హెచ్ పి ఎస్ నాయకులు రాజు, లక్ష్మి, ఇందిరా, కమలమ్మ , మల్లయ్యా, తదితరులు పాల్గొన్నారు.





# బ్యాంకింగ్ అవగాహన సదస్సు

మన సాక్షి గొంతుక న్యూస్ మహమ్మదాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 23మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలంలోని నంచర్లలోని ఎస్బీఐ శాఖలో మంగళవారం బ్యాంకింగ్ మరియు సామాజిక భీమా పథకాలపై అవగాహన సదస్సు జరిగింది. గ్రామస్తులు, మహిళలు, యువకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన, అటల్ పెన్షన్ యోజన, ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన, జీవన జ్యోతి భీమా వంటి పథకాలపై వివరాలు తెలియజేశారు. పాత ఖాతాల పునరుద్ధరణ, సైబర్ నేరాల నివారణ, క్లెయిమ్ చేయని డిపాజిట్లను తిరిగి పొందే విధానంపై కూడా అవగాహన కల్పించారు. స్థానిక ఎస్బీఐ శాఖ మేనేజర్ ఎం. మానికేశ్వరి, ఎల్డిఎం చంద్రశేఖర్, ఎఫ్ఐ మేనేజర్ శ్రీరామ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె.ఎం. నారాయణ, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ జి. గోపాల్ రెడ్డి, గ్రామ పెద్దలు ఈసా బస్రావి, అశోక్ రెడ్డి, జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బహుజన బతుకమ్మ పోస్టర్ విడుదల

మన సాక్షి గొంతుక న్యూస్, గండీడ్, ప్రతినిధి, సెప్టెంబర్



23. మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలో సోమవారం బహుజన బతుకమ్మ పోస్టర్‌ను ఘనంగా విడుదల చేశారు. ఈ నెల 30న వెన్నచేడ్ గ్రామంలో జరగనున్న బహుజన బతుకమ్మ వేడుకను విజయవంతం చేయాలని నాయకులు ప్రజలను పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏపీ జితేందర్ రెడ్డి, ఉమ్మడి మండల పీఎసిఎస్ చైర్మన్ గిరమోని లక్ష్మీనారాయణ, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పెంట్యానాయక్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు ఆశన్న, జంగల్ల భీమయ్య, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు బోరు కృష్ణయ్య, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ దోమ రామచంద్రారెడ్డి, గుముడాల చెన్నయ్య, కామి వెంకట్రాములు, హస్నాబాద్ వెంకటయ్య, కోట్యానాయక్, కర్రె మహేందర్, పిట్ల మాణిక్యం, రంగారెడ్డిపల్లి వివేకానంద్, బాగయపల్లి శంకర్, స్వేరోస్ నాయకులు విజయ్ కుమార్, నర్సింలు, ప్రేమ్ కుమార్, బాలయ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో బతుకమ్మ సంబరాలు

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 23 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి(గంగాధర మధుసూదన్)మంగళవారం ధర్మపురి నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సతీమణి శ్రీమతి కాంత కుమారి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించగా ధర్మపురి నియోజకవర్గంలోని ఆడపడుచులు బతుకమ్మ ఆటపాటల్లో ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కాంత కుమారి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ యొక్క విశిష్టతను తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ముఖ్యంగా ధర్మపురి నియోజకవర్గ ప్రజలందరికీ బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ పండుగను ప్రజలంతా ఆనందోత్సహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.



# వరదలకు కొట్టుకుపోయిన రావి చెట్టు తండా బ్రిడ్జి నిర్మాణం వెంటనే చేపట్టాలి

తిరుమలాయపాలెం సెప్టెంబర్ 23 //మన సాక్షి గొంతుక //వరదలకు కొట్టుకుపోయిన రావి చెట్టు తండా ఏటిపై బ్రిడ్జిని వెంటనే నిర్మాణం చేపట్టాలని సిపిఎం ప్రతినిధి బృందం డిమాండ్ చేసింది మంగళవారం వరద ప్రహావంలో కొట్టుకుపోయిన గుగులోతు రాములు సంఘటన స్థలాన్ని సందర్శించిన సిపిఎం ప్రతినిధి బృందం మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను డిమాండ్ చేశారు తిరుమలాయపాలెం మండలం పడమట తండాకు చెందిన గుగులోతు రాములు రావి చెట్టు తండా దగ్గర గతంలో వరదకు బ్రిడ్జి నిర్మాణం కొట్టకపోవడం జరిగింది అప్పటినుంచి ప్రజలు ఏటి అవతల ఇవతలకు చట్టాపైన నడుచుకుంటూ రాకపోకలు కొనసాగిస్తున్నారు దానివల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు ఆ యొక్క చట్టపై ఏరు దాటడానికి నడుస్తున్న గుగులోతు రాములు వరదల్లో కొట్టకపోయి ఇంతవరకు ఆచూకీ తెలియని పరిస్థితి ఏర్పడింది ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి ఏటి పై కొత్త బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని అట్లాగే మండలంలో బంధంపల్లి ఏటి పై నిర్మించిన కాణాలు పూడికపోయినా కనీసం పట్టించుకోవటం లేదని బంధం పల్లి చుట్టు ప్రక్కల వరదలు వచ్చినప్పుడు ప్రజల రాకపోకలకు అంతరాయం కలుగుతుందని అనేకసార్లు ప్రభుత్వం దిష్టి తీసుకువెళ్లిన పట్టించుకోవటం లేదని ఇప్పటికైనా రావి చెట్టు తండా దగ్గర బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ప్రజలను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు అట్లాగే రాములు కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు దాసరి మహేందర్ బానోతు బాలు గుగులోతు వాలియా గుగులోతు ధర్మ బాలు బాలాజీ మందడి ఆనందరావు పుసులూరి వీరభద్రం తుళ్లూరు నాగేశ్వరరావు పురం మల్లయ్య వీరన్న రాఘవులు తదితరులు పాల్గొన్నారు



# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిరసన ర్యాలీ

## మద్దతు తెలిపిన మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు...

మన సాక్షి గొంతుక /తోరూర్ సెప్టెంబర్ 23.తొర్రూరు మండల కేంద్రంలో గత ప్రభుత్వంలో నిర్మించిన దాదాపు 260డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ లో నిర్మాణం చేసి పంచుటకు సిద్ధం ఉండే టైంలో ఎన్నికల నోటిఫికేషన్ రావటం వలన ఇవ్వలేక పోవడం జరిగింది. అప్పటినుంచి ఇప్పటివరకు సుమారుగా 22 నెలలు అయింది కాంగ్రెస్ ప్రభుత్వం లోకి వచ్చి అయినా ఇప్పటివరకు లబ్ధిదారులకు అందించకపోవడం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి నిర్లక్ష్య ధోరణికి నేడు సిపియం పార్టీ ఆధ్వర్యంలో తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఆందోళన కార్యక్రమానికి హాజరై సంఘీభావం తెలిపిన రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడుతూ.. అధికారులతో మాట్లాడి త్వరలో లబ్ధిదారులకు ఇండ్లు అందే విధంగా కృషి చేస్తానని వారికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ,మండల ,తొర్రూరు పట్టణ మరియు మండల కేంద్రానికి చెందిన వివిధ గ్రామాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు సిపియం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో వైభవంగా బతుకమ్మ సంబరాలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:జనగామ ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం ఆధ్వర్యంలో స్థానిక గాయత్రి గార్డెన్స్ నందు అంగరంగ వైభవంగా బతుకమ్మ పండుగ సంబరాలు నిర్వహించారు.జనగామ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి డా.మాధంశెట్టి వరూధిని,వారి కార్యవర్గం కృషితో బతుకమ్మ సంబరాలు విజయవంతం అయ్యాయి.ఒక్కొక్క పువ్వు చేర్చితేనే బతుకమ్మ అవుతుంది.అలాగే ఒక్కొక్కరి సహకారం ఉంటేనే మహాసభ బలపడుతుంది అనే సత్యాన్ని ఈ వేడుక మరోసారి చాటి చెప్పింది.ఈ కార్యక్రమంలో మండలాల వారీగా పాల్గొన్న ఆర్యవైశ్య బంధుమిత్రులు,వారి కుటుంబ సభ్యులు అందించిన సహకారం నిజంగా ప్రశంసనీయం.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు ఉప్పల శారద,విశిష్ట అతిధులుగా రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సామ్రాజ్య లక్ష్మీ మరియు జనగామ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ హాజరై మాట్లాడుతూ "ఏ కార్యం అయినా సమిష్టి కృషితోనే విజయవంతం అవుతుంది" అని పేర్కొన్నారు.జనగామ జిల్లాలో 12 మండలాల్లో 11 మండలాలకు కమిటీలు ఏర్పాటు చేయడంలో సహకరించిన పెద్దలు,మహిళా మూర్తులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి వరూధిని మాట్లాడుతూ "మేము పిలుపునిస్తే వెంటనే స్పందించి,ప్రత్యేకంగా బతుకమ్మలు తయారు చేసి,జిల్లా కేంద్రంలో పాల్గొన్న మహిళామణులు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు.దేవుడిని పూలతో పూజించడం ఒక ఆనందం అయితే,పూలతోనే బతుకమ్మను పూజించడం ప్రకృతిని ఆరాధించడం,ఆ అనుభూతి వర్ణనాతీతం" అని అన్నారు.రాష్ట్ర అధ్యక్షురాలు ఉప్పల శారధ,సామ్రాజ్య లక్ష్మీ మహిళలతో కోలాటాలు ఆడి, ఉత్సాహపరిచారు.ఉత్తమ బతుకమ్మలకు ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులు,ప్రోత్సాహక కానుకలు,లక్కీ డ్రాలు తదితర గిఫ్టులు అందజేసి కార్యక్రమాన్ని మరింత వైభవోపేతం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి కోశాధికారి తమ్మి స్రవంతి,ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్ను నరసింహులు,రీజియన్ చైర్మన్ పడకంటి రవీందర్,జోన్ చైర్మన్ యూత్ జిల్లా విభాగం నాయకులు గంగి శెట్టి మంజు నాథ్,బోనగిరి శ్రవణ్ కుమార్, గాంధీ లిరిల్ కుమార్,వివిధ మండలాల అధ్యక్షులు అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం!




మన //సాక్షి// గొంతుక// గోదావరిఖని// పెద్దపెల్లి జిల్లా అంతర్గాం మండలం. పెద్దంపేట.పరిష్కారంకై పోరాడుదాం!!పోటు రంగారావు (సిపిఐ ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి (సిపిఐ ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామంలో ఉమ్మడి జిల్లా సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా( సిపిఐ ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు గారు పాల్గొని మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ నాయకత్వంలో హిందూత్వ ఫాసిస్ట్ శక్తులు కార్పొరేట్ల పూర్తి మద్దతుతో దూకుడుగా ముందుకు సాగుతున్న కాలం. అలాగే, ఇది కార్మికవర్గం, రైతులు, మహిళలు, విద్యార్థులు, యువత, జర్నలిస్టులు, ముస్లింలు, క్రైస్తవులు, గిరిజనులు, దళితులు మరియు ఇతర అణగారిన వర్గాల పోరాటం మరియు ప్రతిఘటనల కాలం. ఈ కాలంలో, ట్రంప్ పరిపాలన యొక్క ఏకపక్ష సుంకాల దాడి చేస్తున్న కాలం. భారతదేశం-పాకిస్తాన్ యుద్ధాన్ని ముగించడంలో కీలక వ్యక్తిగా డోనాల్డ్ ట్రంప్ పదేపదే చెప్పుకుంటున్న సమయంలో, ప్రజలకు "విశ్వ గురువు"గా భావించే "ప్రపంచంలోని 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ" బలం గురించి చెప్పుకునే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లేదా ఆయన మంత్రివర్గం ట్రంప్ యొక్క వాదనలను బహిరంగంగా తిరస్కరించలేదు కార్పోరేట్లకు దోచి పెట్టడానికే పత్తి పై 11% శాతం దిగుమతి పన్నుతగ్గింపు చేశారని, పత్తి రైతుల పుట్టికి ముంచడానికే కేంద్రం కుట్రపూరితంగా పత్తి పంటపై దిగుమతి పన్ను తగ్గించారని తీవ్రంగా విమర్శించారు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రైతులకు యూరియా అందించటంలో విఫలమైందని, వెంటనే రైతులకు సరిపడా యూరియా అందించాలని, విదేశాల నుండి దిగుమతి చేసుకున్న పత్తికి తగ్గించిన సుంకాలు పెంచాలని, వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం వెంటనే రైతులకు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, మొక్కజొన్న పంట చేతుకోచ్చింది అని ఇప్పటికి కూడా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడం సిగ్గుచేటు అన్నారు. వెంటనే మొక్కజొన్నకు మద్దత్తు ధర ప్రకటించి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి కొనుగోలు చేయాలి అని ఆయన డిమాండ్ చేశారు. వర్షాలకు జిల్లాలో అనేక చోట్ల పంటలు నీటిపాలు అయ్యాయని నష్టపోయిన రైతులను తక్షణం ఆదుకోవాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం ప్రజా సమస్యల పరిష్కారంతో పోరాడుదాం అని పిలుపునిచ్చారు ఇంకా ఈ కార్యక్రమంలో (సిపిఐ ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ కె.రమ, నందిరామయ్య, ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు తోకల రమేష్, గుమ్మడి వెంకన్న, ఈసంపల్లి రాజేందర్, గొల్లపల్లి చంద్రయ్య, మార్త రాములు పుల్లూరి నాగభూషణం, పెండ్యాల రమేష్, గూడూరి వైకుంఠం మార్త రాములు, జిందం రామ్ ప్రసాద్, కోడిపుంజుల లక్ష్మి, కట్ట తేజేశ్వర్, బుసిపాక దేవయ్య, చిలుక రాజు, కలువల రాయమల్లు, పెండ్యాల ఓదెలు, మార్త రాధ, రామస్వామి నంబయ్య తదితరులతోపాటు 100 మంది సభ్యులు పాల్గొన్నారు

# కులమార్పిడిపై బీసీ విద్యార్థి సంఘం ఆందోళన



మన సాక్షి గొంతుక న్యూస్ సెప్టెంబర్ 23 మహమ్మదాబాద్ ప్రతినిధి: మహబూబ్‌నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలంలో కులమార్పిడి జరుగుతోందని ఆరోపిస్తూ బీసీ విద్యార్థి సంఘం నాయకులు మంగళవారం మండల తహశీల్దార్ విద్యాసాగర్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జీవో ప్రతులను అందజేసిన వారు, బీసీ విద్యార్థులకు అన్యాయం జరుగుతోందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.మహబూబ్‌నగర్ జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ, "మాదరి కురువ కులాన్ని బీసీ జాబితాలో కురుబ కులంగా చూపించడం ద్వారా బీసీ విద్యార్థుల హక్కులను కాలరాస్తున్నారు. ఈ కులం ఎస్సీ జాబితా నంబర్ 30లో ఉంటూ, బీసీ జాబితాలో కూడా చేర్చబడుతోంది. ఇది రాజ్యాంగ విరుద్ధం" అని ఆరోపించారు. ఈ అన్యాయాన్ని సరిదిద్దకపోతే బీసీ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.బీజేపీ మండల అధ్యక్షులు నరసింహ మాట్లాడుతూ, "బీసీ జాబితాలో ఎవరిని పడితే వారిని చేర్చడం సమంజసం కాదు. బీసీల హక్కులను కాపాడాల్సిన అవసరం ఉంది. విద్య, ఉపాధి అవకాశాల్లో ఇప్పటికే నష్టపోయాం. మాకు రావాల్సిన హక్కులు మాకే దక్కాలి" అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకుడు దోమ వెంకటేష్, మాజీ సర్పంచ్ బోయిని కిష్టయ్య, మున నరసింహ, గుల్ల శ్రీనివాస్, దస్తయ్య ముదిరాజ్, బీసీ సంఘం మండల అధ్యక్షులు వేణుగౌడ్, యాదగిరి, గోపాల్, సత్యం, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# జీఎస్టీ తగ్గించడం హర్షించదగ్గ విషయం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:ప్రధాని మోదీ నిత్యావసర,వ్యవసాయ సేద్య పరికరాలు,ఎలక్ట్రానిక్ వస్తువులపై జీఎస్టీతగ్గించడం హర్షించదగిన విషయమని జనగామ జిల్లా బీజేపీ అధ్యక్షుడు సౌడ రమేశ్ అన్నారు.మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకులసమావేశంలో ఆయన మాట్లాడారు.జీఎస్టీ సవరణతోపేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు.జీఎస్టీ తగ్గింపుతో ప్రజలు దసరా దీపావళి పండుగలుముందుగా వచ్చాయని సంతోషం వ్యక్తం చేస్తూ,ఉత్సవాలు చేసుకుంటున్నారు.కాబట్టి అన్ని మండలాలలో అన్ని గ్రామాలలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలుప్రజలదృష్టికితీసుకెళ్లాలనిపిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులుకొంతం శ్రీనివాస్,శివరాజ్ యాదవ్,శశిధర్ రెడ్డి,ఐలోనిఅంజి రెడ్డి,భాగాలనవీన్ రెడ్డి,తోకల ఉమా రాణి,జిల్లా ఉపాధ్యక్షులు దేవర ఎల్లయ్య,జిల్లా కార్యదర్శిలు దుంపల సంపత్,చౌదర్పల్లిసతీష్,జనగామ పట్టణ అధ్యక్షులు అనిల్ గౌడ్,పెద్దోజు జగదీష్,ఆఫీస్ సెక్రటరీ రవి రాజా,జిల్లా మీడియా కన్వీనర్ రమేష్,మహిపాల్,శివకృష్ణ,యాదగిరి,అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# దుర్గామాత నవరాత్రి సందర్భంగా త్రిపుర బాలసుందరిపూజ



మన// సాక్షి //గొంతిక //గోదావరిఖని/గౌతమి నగర్ శాంతినగర్ 23 వ డివిజన్ దుర్గామాత నవరాత్రి మంగళవారం రెండో రోజు పూజారి ఉదయం నుండికోట రాజిరెడ్డి రజిత దంపతులు బెత్తం రామచంద్రారెడ్డి దంపతులు సాయి దంపతులు మధ్యాహ్నం వరకు అమ్మవారికి ప్రత్యేకంగా అభిషేకాలు పంచామృతాలు పూజా కార్యక్రమం జరిగాయి కార్యక్రమంలో ప్రత్యేకంగా ఆకర్షణ చిన్నపిల్లలకు త్రిపుర బాల సుందరి పూజ దేవునితో సమానంగా చిన్నపిల్లలకు ఇష్టమైన కావాల్సిన ఇచ్చి ఎంతో ఉత్సాహంగా ఆనందంగా పిల్లలు సంతోషపడ్డారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నల్లాల ప్రణీత్ రాజు జగదీష్ చంద్రశేఖర్ రెడ్డి రాజు భక్తులు పాల్గొన్నారు

# పాస్ పోర్ట్ లో ఇంటిపేరు మార్పు

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయు చున్నది ఏమనగా నా పేరు స్రవంతి గాదె %ఔ/శీ% గాదె తంబి రాజు (%భూఖంజాశీఠ చీశీ. ఖ%5666558) తప్పుగా నమోదు చేయబడినది. కావున ప్రస్తుతం నా ఇంటి పేరు మేరీ స్రవంతి వై,%ఔ/రా% గాదె.తంబి రాజు గా మార్చబడినది.

ఇల్లు:
మేరీ స్రవంతి వై %ఔ/శీ% గాదె తంబి రాజు
%న.చీశీ%: 30-4-234, వేలాంకిని కాలనీ,
%మజ%: శంషాబాద్, ఉప జిల్లా: శంషాబాద్,
జిల్లా: కె.వి.రంగారెడ్డి, తెలంగాణ రాష్ట్రం.
సెల్: 8801602596

# నవరాత్రుల ఆరంభ వేళ డబిల్ గూడలో హరినామ సంకీర్తన





షాద్‌నగర్, సెప్టెంబర్ 23 (మన సాక్షి గొంతుక):దేవి నవరాత్రుల ప్రారంభం సందర్భంగా మహేశ్వరం మండలం డబిల్ గూడ గ్రామంలోని దుర్గమ్మ మండపంలో భక్తి మయమైన వాతావరణం నెలకొంది. శ్రీవాణి సాంస్కృతిక సంస్థ షాద్‌నగర్ భజన బృందం ఆధ్వర్యంలో ప్రత్యేక హరినామ సంకీర్తన కార్యక్రమం నిర్వహించగా, గ్రామమంతా భక్తి తరంగాలతో మార్మోగిపోయింది.ఈ సందర్భంగా దుర్గమ్మ బాలాత్రిపురసుందరి అవతారం ధరించి భక్తులకు దర్శనమిచ్చింది. అమ్మవారి శోభాయమానమైన అలంకరణ, మండపంలోని దీపాలంకరణ, పుష్పాలతో చేసిన అలంకారం భక్తుల హృదయాలను ఆకట్టుకుంది. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని కోరికలు కోరుకున్నారు.శ్రీవాణి భజన బృందం ఆలపించిన హరినామ గానాలు భక్తులను ఆధ్యాత్మిక మయతలో ముంచెత్తాయి. మహిళలు, చిన్నారులు, యువకులు ఉత్సాహంగా పాల్గొని గ్రామం భక్తిరసంలో తేలిపోయింది. పండితులు దేవి మహిమను వివరిస్తూ ఉపన్యాసాలు ఇచ్చారు.కన్నా మాస్టర్, గోపాల్ రెడ్డి, గౌరి శంకర్, రమేశ్, సురేష్, నర్సింలు, ఇస్తారి, భీమయ్య, హరిదర్, పవన్ కుమార్, రాములు తదితరులు గ్రామ ప్రజలతో కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తాంబూలాలు, ప్రసాదం పంపిణీ చేసి భక్తులను సత్కరించారు.గ్రామస్తులు మాట్లాడుతూ %“ప్రతి ఏడాది శ్రీవాణి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో నవరాత్రుల్లో జరిగే ఈ భజన కార్యక్రమాలు గ్రామానికి కొత్త ఉత్సాహం, శాంతి వాతావరణం తీసుకొస్తాయి. ఈసారి బాలాత్రిపురసుందరి అవతారంలో అమ్మవారి దర్శనం చూసి మనసు నిండిపోయింది” అని ఆనందం వ్యక్తం చేశారు.గ్రామ పెద్దలు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## అర్వో వాటర్ ప్లాంట్లు సింగరేణి అధికారుల ద్వారా మరమ్మత్తులు చేపించిన మద్దెల దినేష్

మన// సాక్షి //గొంతుక//గోదావరిఖని// గోదావరిఖని ప్రాంతంలోని సింగరేణి ప్రభావిత ప్రాంతమైన ఉమ్మడి 33వ డివిజన్ సరిహద్దులోని సింగరేణి స్టేడియం దగ్గరి ఆర్వో వాటర్ ప్లాంట్ మరియు జవహర్ నగర్ లోని హానుమాన్ గుడిలో లోని ఆర్వో వాటర్ ప్లాంట్లు గత కొన్ని రోజుల నుండి పనిచేయక పోవడంతో స్థానిక డివిజన్ల ప్రజలు మద్దెల దినేష్ దృష్టికి తీసుకరాగా సింగరేణి అర్జీ -1 సివిల్ . (డీజీఎం కేజీఎన్) వరప్రసాద్ గారికి మరియు స్థానిక సివిల్ సూపర్ వైజర్ నవనీత్ రెడ్డి గార్ల దృష్టికి తీసుకెళ్లగా హైద్రాబాద్ కు చెందిన టెక్నిష్యన్ లను పిలిపించి మరమత్తులు చేపించడం జరిగింది.





## గ్రామాలలో పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నంరంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని, రాయపోలు ముక్కునూరు దండు మైలారం నెర్ర పెల్లి పోల్కంపల్లి నాగనపల్లి గ్రామ పంచాయితీలకు గ్రాస్ కట్టర్, గ్రామపంచాయతీ సిబ్బందికి దసరా కానుకగా బి ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం దుస్తుల పంపిణి చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామిరెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో డ్రగ్స్ , గంజాయి ఆన్లైన్ గేమ్, ఆన్లైన్ బెట్టింగ్ లకు దూరంగా ఉండాలని యువకులను విద్యార్థులను అప్రమత్తం చేయాలని కోరారు. గ్రామపంచాయతీ సిబ్బందికి కనీస వేతనం చెల్లించాలని కోరారు. ఇదే క్రమంలో గ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని పారిశుధ్య కార్మికులను కోరారు. ఈ సందర్భంగా అందరికీ అడ్వాన్స్ సద్దుల బతుకమ్మ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బూడిద నర్సింహారెడ్డి, బూడిద చిన్న రామ్ రెడ్డి, రవనమోని జంగయ్య, మంగ ఐలేష్, రవీందర్ మంగ, జగన్నాథ్ , జగదీష్, లింగం, మడుపు గోపాల్, శేఖర్, గొరిగె రమేష్, బాలు గౌడ్, ఈశ్వర్, బిఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### మధిర రిటైర్డ్ సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన ఆదూరి

## అబ్రహంకి ఘన సన్మానం




మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్మధిర స్విమర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జంగా నరసింహారెడ్డి నాయకత్వం లో మధిర చెరువు ఘాటు వద్ద ఘనమైన సన్మానం జరిగింది.ఈ సన్మాన కార్యక్రమంలో ముందుగా ప్రచార కార్యదర్శి లింగంపల్లి అప్పారావు మాట్లాడుతూ మన మధిర స్విమర్స్ అసోసియేషన్ గౌరవ సలహాదారుల కొనసాగుతున్న సౌమ్యుడు,మంచి మనిషి, వివాదరహితుడు మధిర స్విమర్స్ అసోసియేషన్ సభ్యులందరి మనసు చోరగన్న మన ఆదూరి అబ్రహంను రిటైర్డ్ సంఘ అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు సంఘ సభ్యులకు న్యాయం జరుగుతుందని వారికి సేవ చేసుకునే అదృష్టం అబ్రహంకు కలిగినందుకు మన అదృష్టంగా భావించి అటువంటి వ్యక్తికి మన సిమ్మర్స్ అసోసియేషన్ అందరు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జంగా నరసింహారెడ్డి పల్ల పోతుల ప్రసాద్ జంగా శ్రీనివాసరెడ్డి తూములూరి రాజా లింగంపల్లి అప్పారావు శీలం నరసింహారావు( సిపిఎం) గండూరి రాంబాబు ఊటుకూరి భాస్కరరావు చల్ల సత్యనారాయణ కంచి పోగు ఆదం వేముల నవీన్ శీలం శ్రీనివాసరెడ్డి కళ్యాణపు పున్నయ్య బజాజ్ సాంబిరెడ్డి మహంకాళి వెంకట శ్రీనివాసరావు కస్తాల సతీష్ భూసా కోటేశ్వరరావు మునగాల తిరుపతిరెడ్డి కొలగాని శ్రీనివాసరావు ఆవుల సంతోష్ సామినేని సాంబశివరావు పిల్లి నరసింహారావు గుంటుపల్లి కిషోర్ మేకల ఉపేంద్ర గొల్లపల్లి శ్రీనివాసచారి సముద్రాల ఉపేందర్ ఆలా ప్రసాద్ మాచర్ల శ్రీనివాసరావు ఒట్టే సైదులు ఏలూరి దుర్గాప్రసాద్ గద్దల కోటయ్య నంబూరు మురళి వై నాగేశ్వరరావు దాచేపల్లి రాము దాచేపల్లి మురళీకృష్ణ అంకమ రావు గోపి చలవాది వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

### రెండవ రోజు గాయత్రి దేవిగా

## అమ్మవారి అవతారం



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గుర్రంపోడు మండలం పాల్వాయి గ్రామంలో దేవి శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు మంగళవారం గాయత్రీ దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ గ్రామ పూజారి నిమ్మగడ్డ గడ్డ సత్యనారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని తరించారు. రెండవ రోజు నవరాత్రి వేడుకలలో భాగంగా అమ్మవారిని చక్కగా పూలతో అలంకరించి,ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భక్తాదులకు ప్రసాదాన్ని వితరణ చేశారు.గ్రామంలోని భక్తాదులు పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని వారు తమ మొక్కలను తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు యువకులు అందరూ పాల్గొన్నారు.

## వరంగల్ తూర్పులో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్

మనసాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలోని 41వ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ చరిత్రలో కొత్త అధ్యాయం లిఖించబడింది.ఇకపై



వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరదలచిన ప్రతి ఒక్కరూ,ఆయా డివిజన్ల ముఖ్య కార్యకర్తల సమిష్టి తీర్మానం మేరకే పార్టీలో చేర్చబడతారని స్పష్టంచేయబడింది.అనంతరం నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ...ఈ నిర్ణయం ద్వారా కార్యకర్తలకు ఉన్నత గౌరవం లభిస్తుంది.పార్టీ వ్యవస్థలో పారదర్శకత పెరుగుతుంది.వ్యక్తిపరమైన ఆధిపత్యం తగ్గి సమిష్టి బలం పెరుగుతుంది.వరంగల్ తూర్పు నుండి ప్రారంభమైన ఈ విప్లవాత్మక మార్పు కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు భవిష్యత్తులో సరైన న్యాయం జరగనుంది.కార్యకర్తలకు విశ్వాసం మరియు నమ్మకం పెరుగుతుంది.కార్యకర్తలే బలం,కార్యకర్తలే నిర్ణయం!బీఆర్ఎస్‌లో చేరాలంటే%ౌ% కార్యకర్తల గౌరవమే ప్రవేశ ద్వారం!కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అన్న సత్యానికి నిలువెత్తు నిదర్శనం బీఆర్ఎస్!”అని నరేందర్ అన్నారు.పై నిర్ణయాల ప్రకారం ఈరోజు 41 డివిజన్లోని ముఖ్య కార్యకర్తల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని కొత్తవారిని గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం.బిఆర్ఎస్ పార్టీలో చేరిన ముఖ్యులు మహమ్మద్ మసూక్,యాకూబ్, బియబాని,యాకూబ్ పాషా,నూరుద్దీన్,యాకూబ్ పాషా అఫ్జల్,మాసూక్,ఆసన్,ఖాజా అల్లావుద్దీన్,అంకుష్,మైనారిటీ నాయకులు ఈ సమావేశంలో 41వ డివిజన్ ఇంచార్జిలు,ప్రముఖ నేతలు,యువజన నాయకులు,మహిళా నాయకురాళ్లు మరియు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## డైరెక్టర్ల చొరవతో రైతులకు యూరియా సరఫరా




మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు: గత నెల రోజుల నుండి యూరియా కోసం రైతుల కష్టాలు సహకార సంఘం డైరెక్టర్లతో యూరియా సరఫరా కావడంతో రైతులు కొంత ఉపశమనం పొందినట్లు అయింది. మండలంలోని పాల్వాయి కస్టర్ పరిధిలో పాల్వాయి కాల్వపల్లి, మునింకాని గూడెం చెందిన రైతులు ఇన్ని రోజులు యూరియా ఎక్కడ ఇస్తారో అర్థం కాక మల్లెపల్లి మండలానికి వెళ్తే గుర్రంపొడుకు వెళ్ళమని గుర్రంపొడుకు వెళ్తే మీ సహకార సంఘం మల్లె పెల్లి కావున యూరియా అక్కడే అందిస్తారని వ్యవసాయ అధికారులు చెప్పడంతో పక్క మండలం గుడిపల్లి కి వెళ్లగా మీ ఆధార్ కార్డులు గుర్రంపూడు మండలానికి చెందిన కావున అక్కడే ఇస్తారని చెప్పడంతో రైతులు దిక్కుతో స్థితిలో ఇటు పంటలకు యూరియా వేసే టైం అయిపోతుందని ఆందోళన చెందుతున్న సమయంలో కొండమల్లేపల్లి సహకార సంఘానికి చెందిన డైరెక్టర్లు మారం అశోక్ రెడ్డి బైరెడ్డి పద్మా సత్యనారాయణల చొరవతో సంబంధిత అధికారులతో మాట్లాడి మూడు గ్రామాలకు కలిపి రైతులకు యూరియా సరఫరా చేయాలని అధికారులను గట్టిగా నిలదీయడంతో మంగళవారం పాల్వాయి రైతు వేదికకు 220 బస్తాల యూరియా సరఫరా చేయడంతో మూడు గ్రామాల రైతులు వచ్చినటువంటి యూరియాను అత్యవసరమైన రైతులకు మాత్రమే రైతులకు అందజేయడం జరిగిందని మిగతా రైతులకు కూడా దశలవారీగా యూరియా సరఫరా చేయడం జరుగుతుంది రైతులు ఎవరు కూడా అధైర్యపడవద్దని సకాలంలో అందరికీ యూరియా సరఫరా చేస్తామని డైరెక్టర్లు రైతులకు హామీ ఇచ్చినారు.క్లస్టర్ గ్రామానికి యూరియా రావడంతో సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు



## గజ్జెల చెన్నారెడ్డిని పరామర్శించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గుర్రంపోడు మండల బీఆర్ఎస్ మాజీ అధ్యక్షులు గజ్జెల చెన్నారెడ్డి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్సను పొందిన అనంతరం హైదరాబాదులోని తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారన్న విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి మంగళవారం హైదరాబాదులోని గజ్జెల చెన్నారెడ్డి స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు మునుకుంట్ల రాజేష్ రెడ్డి ఉన్నారు.

# ప్రజా పాలన కాదు ప్రజాస్వామ్యాన్ని కూని చేసే పాలన



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఇంజాపూర్ గ్రామంలో గత 15 రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా సోషల్ మీడియా పోస్ట్ పెట్టాడని మురళీధర్ రెడ్డి అనే బిఆర్ఎస్ పార్టీ సానుభూతిపరుడు అభిమాని 12 రోజులు కస్టడీలో ఉండి నిన్న జైలు నుండి ఇంటికి వచ్చిన తరుణంలో మురళీధర్ రెడ్డిని ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో ఇంజాపూర్ గ్రామంలో వారి స్వగృహంలో పరామర్శించి, ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రెండు మాసాలు తక్కువ రెండు సంవత్సరాలు గడుస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రతినిధి ప్రజలను భయాందోళన గురి చేయటం రియల్ ఎస్టేట్ వ్యాపారులను ఇబ్బంది పెట్టడం తప్ప నియోజకవర్గ అభివృద్ధి కోసం పనిచేయటం లేదని ఆరోపిస్తూ మురళీధర్ రెడ్డి సోషల్ మీడియాలో ,( కుమార్ రాజా వసూలు రాజా,) అనే ఒక చిన్న పోస్టు ఇన్ డైరెక్ట్ గా ఇక్కడున్న ప్రజాప్రతినిధులకు గుచ్చుకోవడంతో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని తనొక్కడే కాకుండా 60 మంది ఈ పోస్ట్ పెట్టినప్పటికీ కక్షపూరితంగా టెర్రరిస్ట్ కేసు పెట్టి ఆ తర్వాత ఇది సరైనది కాదని బేలబుల్ సెక్షన్ నమోదు చేసి 12 రోజులు కస్టడీ కి పంపించడం దుర్మార్గమని ఇది కచ్చితంగా కక్ష సాధింపు చర్యని ప్రజా ప్రతినిధులు ఈ రకమైన ఒత్తిడి తీసుకొచ్చి కేసు పెట్టమని చెప్పినంత మాత్రాన పోలీసు అధికారులు నిజానిజాలు తెలుసుకోకుండా ఇలాంటి కేసులకు గురి చేయటం సరైంది కాదని ఒకవేళ తప్పు ఉంటే పెట్టాలని, తప్పులేని పక్షంలో ప్రజా ప్రతినిధి ఒత్తిడిలకు గురై ఇలాంటి చర్యలు తీసుకోవడం సరైన పద్ధతి కాదని, ప్రజలన్నీ గమనిస్తున్నారని ప్రెస్ మీట్ సమావేశములో తెలియజేశారు. మా క్యాడర్ రక్షించుకోవడంలో నేనెప్పుడూ ముందు వరుసలో ఉంటానని పార్టీ కార్యకర్తలు ఎవరు భయపడొద్దని ఆయన అన్నారు.

# ప్రసవాలన్నీ ప్రభుత్వ వైద్యశాలల్లోనే జరగాలి

## డిప్యూటీ డిఎంహెచ్ఓ. డాక్టర్ చందు నాయక్



తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 23 //మన సాక్షి గొంతుక// ప్రజలకు ప్రభుత్వ పథకాలు, ప్రోత్సాహకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి ప్రతి ప్రసవం ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరిగేలా చూడాలని అనిడిప్యూటీ డీఎంహెచ్వో. డాక్టర్ చందు నాయక్ తెలిపారు మంగళవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో తిరుమలాయపాలెం మండల స్పెషల్ ఆఫీసర్ రమేష్ బాబు తో కలిసి ఏర్పాటుచేసిన సమావేశంలో .తిరుమలాయపాలెం మండల పరిధిలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లకు అంగన్వాడీల సమన్వయంతో గర్భిణులు ప్రసవాలకు ప్రైవేట్ వైద్యశాల లకు వెళ్ల కుండా ప్రభుత్వ వెద్యశాలలో ఉండే సదుపాయాలు, వసతులు, పథకాల గురించి తెలియజేసి ప్రభుత్వ వైద్యశాలలో ప్రసవాలు జరిగేలా చూడాలన్నారు. ఎక్కువ శాతం సాధారణ కాన్పులు అయ్యేలా చూడాలన్నారు. ప్రతి నెలా ఆయా వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం మెడికల్ సూపర్ డెంట్ డాక్టర్ కృపా శ్రీ చరణ్, డాక్టర్ వైదేహి, డాక్టర్ వసుంధర, డాక్టర్ అవినాష్ మండల పరిధిలోని ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు

# గంగాధరలో కోర్టు ఏర్పాటు చేయాలి



మన సాక్షి గొంతుక న్యూస్/గంగాధర: మండల కేంద్రమైన గంగాధర లో జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు ఏర్పాటు చేయాలని రాష్ట్ర న్యాయశాఖ మంత్రి, లా సెక్రటరీ లకు సీనియర్ అడ్వకేట్ కోలకాని భూమయ్య విజ్ఞప్తి చేశారు.గంగాధర చుట్టుపక్కల మండలాల పేద ప్రజల సౌకర్యం కొరకు సత్వర కేసుల పరిష్కారం గురించి కరీంనగర్ జిల్లా గంగాధర మండలం లో న్యాయస్థానం ఏర్పాటు చేయాలన్నారు.కరీంనగర్ జిల్లాలోనే 36 గ్రామలతో పెద్ద మండలం గంగాధర.ఇక్కడ కోర్టు ఏర్పాటు చేసినచో రామడుగు,చొప్పదండి మండలాలకు అందుబాటులో ఉంటుంది.గంగాధర చుట్టుపక్కల మండలాలకే కాక రాజన్న సిరిసిల్ల,జగిత్యాల జిల్లాల ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది.చొప్పదండి నియోజకవర్గంలో కోర్టు లేదు.కావున స్థానిక శాసన సభ్యులు మేడిపల్లి సత్యం గంగాధరలో కోర్టు ఏర్పాటుకు చొరువ చూపాలని సీనియర్ అడ్వకేట్ కోలకాని భూమయ్య తెలిపారు.గంగాధర,రామడుగు మండల చుట్టుపక్కల గ్రామాల ప్రజల చిరకాల వాంఛ అయిన కోర్టు ఏర్పాటు గురించి స్థానిక నాయకులకు కృషిచేయాలని సీనియర్ అడ్వకేట్ కోలకాని భూమయ్య తెలిపారు.

## పట్నం మహేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు

# తెలిపిన మర్రి నిరంజన్ రెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:శాసనమండలి సభ్యులు పట్నం మహేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకేను అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి సభ్యులు, ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి.

## ఏండ్లు గడుస్తున్న అభివృద్ధికి నోచుకోని

# రహదారులు,వంతెనలు



మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:గత మూడు సంవత్సరాల క్రితం వరుదలకి జనగామ మండలంలోని గానుగుపహాడ్ రోడ్డు మరియు చిటకోడూరు బ్రిడ్జి ధ్వంసం కావటం వలన,శాశ్వత పరిష్కారంగా ఈ రెండు బ్రిడ్జిలు నిర్మాణం కావాలని ఇక్కడి ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు.ప్రజలందరి కోరిక మేరకు జనగామ ప్రాంత ప్రజా ప్రతినిధులకు మరియు ప్రభుత్వ అధికారులకు,జిల్లా కలెక్టర్ కు ఎన్నో సార్లు వినతులు సమర్పించడం జరిగింది.మరియు బ్రిడ్జి సాధన సమితి అధ్యక్షుడు యాసారపు కరుణాకర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎదురుగా రిలే నిరాహార దీక్షలు నిర్వహించడం జరిగింది.అంతే గాక తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న శాసన మండలిలో కూడా ప్రతిపాదించినా ఇప్పటి వరకు ప్రభుత్వం బ్రిడ్జిల నిర్మాణం పై చర్యలు తీసుకోలేదు.ఇప్పటికైనా ప్రభుత్వం మరియు అధికారులు వెంటనే స్పందించి బ్రిడ్జిల నిర్మాణం చెపట్టి,ప్రజల సమస్యలను తొలగించాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకురాలు చెరుకూరి మౌనిక యాదవ్ పేర్కొన్నారు.

# నగరాన్ని వరద భయం లేకుండా కాపాడటమే లక్ష్యం... రంగనాథ్..




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 23 హైదరాబాద్ మహానగరాన్ని వరద భయం లేకుండా కాపాడమే లక్ష్యంగా ముందుకు పోతున్నట్టుగా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ఎన్ని విమర్శలు వచ్చినా భవిష్యత్ తరాలు ప్రశాంతంగా జీవించడమే లక్ష్యంగా నగరాన్ని వరదల నుంచి కాపాడడం ప్రజలు ఎలాంటి భయం లేకుండా జీవించేలా చేయడం హైడ్రా ప్రధాన లక్ష్మమని కమిషనర్ రంగనాథ్ అన్నారు. వర్షాకాలంలో కొద్దిపాటి వర్షానికే ప్రతి సంవత్సరం నగరం నీట మునిగే పరిస్థితులు తలెత్తుతున్నాయని అలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా హైడ్రా పనిచేస్తుందని అలాగే డ్రైనేజీ వ్యవస్థను బలోపేతం చేయడం కొత్తనాళాలు కట్టడం కాలువలు నిర్మించడం చెరువులను శుభ్రపరచడం వర్షపు నీరు నిల్వ లేకుండా వరదలు రాకుండా చర్యలు చేపట్టడం అమలు చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులతో పాటు హైడ్రా అధికారులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ నుండి అక్రమంగా తరలిస్తున్న బెల్లం పట్టివేత..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 23 హైదరాబాద్ నుండి అక్రమంగా 900 కేజీల బెల్లం నాటు సారా తయారీకి తరలిస్తుండగా హైదరాబాద్ ఎస్టిఎఫ్ పోలీసులు పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు హైదరాబాదు బేగంబజార్ నుండి 900 కేజీల బెల్లం 10 లీటర్ల నాటు సారా నాగర్ కర్నూల్ తరలి వెళ్తుందని సమాచారం మేరకు మొహిదిపట్నం సమీపంలో కాపు కాసిన ఎస్టిఎఫ్ పోలీసు బృందం వారిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు తెలిపారు ఈ ఘటనలో హారీష్ అనే వ్యక్తిని మరియు ఆటో ట్రాలీని స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు.




## యువ రచయిత ఠాకూర్ అజ్మీరను సన్మానించిన

# కవులు కళాకారుల ఐక్యవేదిక

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:కవులు కళాకారుల ఐక్యవేదిక జనగామ అధ్వర్యంలో యువ రచయిత ఠాకూర్ అజ్మీరను బుధవారం ఘనంగా సన్మానించారు.జనగామ విజయ ఫంక్షన్ హాల్ లో అఖిల భారత బంజారా సేవా సంఘం నిర్వహణలో “ద రెబల్ ఆల్గోరిథమ్” అనే పుస్తకాన్ని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పుస్తక రచయిత ఠాకూర్ అజ్మీరను ఐక్యవేదిక సన్మానించి అభినందించింది.జనగామ జిల్లాకు చెందిన 17 సంవత్సరాల యుక్త వయస్సు కలిగిన ఠాకూర్ ఆంగ్లంలో పుస్తకం రాసి ముద్రించడం గొప్ప విషయమని అంటూ ప్రోత్సాహిస్తున్న తండ్రి, తెలంగాణ ఉద్యమకారులు,మాజీ సర్పంచ్ అజ్మీర స్వామి నాయక్,మంగమ్మ దంపతులను అభినందించారు.ఈ కార్యక్రమంలో జి.వై.గిరి ఫౌండేషన్ జి.కృష్ణ,శ్రీశ్రీ కళావేదిక లగిశెట్టి ప్రభాకర్,కవి హృదయం సాహిత్యవేదిక పెట్లోజు సోమేశ్వరాచారి,అభినందన కల్చరల్ సోసైటీ అయిలా సొమనర్సింహచారి,పోతన సాహిత్య వేదిక కల్నల్ మాచర్ల బిక్షపతి,కవులు,వ్యాఖ్యాతలు డాక్టర్ వేముల సదానందం,రంగరాజు ప్రసాద్,చిలుమోజు సాయికిరణ్,పొట్టబత్తిని భాస్కర్,గడ్డం మనోజ్ కుమార్ గౌడ్,తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్,గుండె కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రైతు పొలం బడి లో

# లింగాకర్షక బుట్టల పంపిణీ



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:రంగారెడ్డి జిల్లా యాచారం మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామంలో కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ వారి కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం, హైదరాబాద్ ఆధ్వర్యంలో మంగళవారం అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ బసవన్నప్ప పర్యవేక్షణ లో టమోటో లో రైతు క్షేత్ర పాఠశాల నిర్వహించారు. బసవన్నప్ప మాట్లాడుతూ ట్రైకోడర్మా విరిడి, సుడోమోనాస్ వంటి బయో పెస్టిసైడ్ గురించి, ట్రైకోకార్డ్స్ ఉపయోగం గురించి వివరించారు. వెంకట రెడ్డి , ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎన్ పి ఎస్ ఎస్ అనే మొబైల్ యాప్ గురించి వివరించి, పురుగు మరియు తెగుళ్లను ఎలా గుర్తించాలి అనే విషయాన్ని చూపించారు. ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఉదయ్ శంకర్ పురుగు ఉనికిని గుర్తించి, పురుగు ఉధృతి నివారణ కోసం లింగాకర్షక బుట్టల వాడకాన్ని వివరించి, రైతులకు లింగాకర్షక బుట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి రాధ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఉమేష్ చండి ఫౌండేషన్, తరపున “ఐ”హెల్త్ క్యాంపు

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 23 హైదరాబాద్ ఉమేష్ చండి ఫౌండేషన్, కార్పోరేటర్ బద్దం నరసింహయ్య యాదవ్, సంధన వేణి మహేంద్ర నాథ్ యాదవ్ ల ఆధ్వర్యంలో ఉచిత ఐ క్యాంపు మెడికల్ క్యాంపు నిర్వహించారు,ఓల్డ్ బోయిన్పల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉమేష్ చండి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత మెగా ఐ వైద్య శిబిరాన్ని,కార్పొరేటర్ బద్దం నరసింహ యాదవ్,అఖిలభారత యాదవ మహాసభ జాతీయ కౌన్సిల్ మెంబర్ సందన వేణి మహేంద్రనాథ్ యాదవ్ లు ప్రారంభించారు, పుష్పగిరి హాస్పిటల్ అధ్యక్షతన ఈ వైద్య శిబిరం జరిగింది ఈ శిబిర కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తి దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ హాజరై మాట్లాడుతూ ఈరోజు ఉమెన్ చండీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు766 మంది నిరుపేదలు హాజరు కాగా 261 మందికి ఉచిత కంటి ఆపరేషన్ చేయించుట జరుగుతుంది అశోక్ తెలిపారు దాదాపు 505 మందికి నెల 26న ఎంఎంఆర్ గార్డెన్స్ లో ఉచిత కంటి అద్దాలు పంపిణి చేయుటకు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమం కార్పొరేటర్ బద్దం నరసింహన్న యాదవ్ సందెనవేని మహేంద్ర యాదవ్ హాస్పిటల్ డాక్టర్ సిబ్బందికి, ఉచిత కంటి శిబిరం విజయవంతం చేసినందకు హృదయపూర్వక కృతజ్ఞతలు అశోక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వేణు డాక్టర్ ప్రదీప్ ఉమెన్ చండీ ఫౌండేషన్ కోఆర్డినేటర్,కేరళ మోహన్ టిస్ షిప్ అండ్ గోట్ సొసైటీ స్టేట్ ప్రెసిడెంట్ అశోక్,ఎంకే రాజేష్, రాజు యాదవ్,శివ కుమార్,బొందు నరసింహ యాదవ్,సాంబమూర్తి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.